


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

## సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- శిష్యుడు :- బ్రహ్మవిద్యకు **అర్హత** ఏమి?

  సద్గురువు :- తనకు నామరూపములున్నాయి **అనుకునే** ప్రతి ఒక్కడూ అర్హుడే.

- శిష్యుడు :- అజ్ఞానం ఎందుకు ఉంది?

  సద్గురువు :- ఉంది అని అనుకుంటున్నావు కాబట్టి.

  (ఇదంతా కలే/మాయే అని అంతరార్థం.)

- : శిష్యుడు :- సద్గురువు బోధనలను విన్న తర్వాత ఇక శాస్త్రాలతో పని **లేదనిపిస్తోంది.**

  సద్గురువు :- బల్లి పడితే శాస్త్రం గాని, **పిడుగు** పడితే ఇక శాస్త్రం తో పని ఏముంది?

- శిష్యుడు :- మఠాలకు, ఆశ్రమాలకు **వారసులు** అవుతున్నారే గాని;

  తత్త్వానికి ఎవరు వారసులు **కావడం లేదు**...

  సద్గురువు :- అది **వీలు** కాదు.

- సతీష్ :- సర్వ శక్తులు కలిగి ఉండి, ఏ శక్తులు **లేనట్లు** ఉంటారు కొందరు మహనీయులు.

  సద్గురువు :- అలా ఉండడం అనేది కూడా ఒక **శక్తే.**

- ఒకరు :- ఏ సమస్య వచ్చినా మీరు ఇంత **నిశ్చింతగా** ఎలా ఉండగలుగుతున్నారు?

  సద్గురువు :- సుఖం వచ్చినా, దుఃఖం వచ్చినా అది **కొద్దికాలమే,**

  ఇది కొద్దికాలమే అని ఉంటాను. అందుకే ఈ నిశ్చింత.